# 10వ తరగతి మాదిరి ప్రశ్నాపత్రము - 21-22

## సంగ్రహణాత్మకమదింపు -1 (2021)

### ప్రథమభాష - తెలుగు

### పేపర్ - 1 & 2

**తరగతి :** **(గరిష్ఠమార్కులు -100)** **సమయం :గం॥3.15 ని॥**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నాపత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.
2. ప్రశ్నాపత్రము చదువుకొనుటకు 15 ని॥లు జవాబులు రాయడానికి 3 గం॥ సమయం పడుతుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే (బుకెలెట్) వ్రాయలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయాలి.

## విభాగము -1

**I. అవగాహన - ప్రతిస్పందన (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థము వ్రాయండి. 1×8=8 మా**

అ) ఆ యేమీ? యొకరాణివాసమును బుణ్యావాసమున్‌దెచ్చినా
వా? యేహైందువుఁడైన నీగతినమర్యాదన్ బ్రవర్తించునే
మా యాజ్ఞన్‌గమనింపవో? జయమదోన్మాదంబునన్‌రేఁగి, నీ
యాయుస్సూత్రములీవ త్రుంచుకొనేదో? యౌద్ధత్యామోర్వన్ జుమీ

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వముగాంచు సమంచిత ప్రభన్
బౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్

**2. క్రింది పద్యములలో ఒకదాని పాదభంగం లేకుండా పూరించి భావాన్ని వ్రాయండి. 1×8=8 మా**

అ) ఆ కంఠంబుగ నిష్ట ..........................................
..........................................................
..........................................................
.......................... శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్

(లేదా)

శివరాజంతట మేల్మొసుంగు ................................
..........................................................
..........................................................
................................ మాతా తప్పు సైరింపుమా !

**3. క్రింది వాక్యాలు సంఘటనాక్రమములో అమర్చి వ్రాయండి. 8 మా**

అ) బ్రహ్మదేవతలతో, మానవుని చేతిలోనే మరణం ఉందని అన్నాడు.

ఆ) రామలక్ష్మణ భరత శత్రఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

ఇ) రాముని కోరికమేరకు తమ వంశపుట్టు పూర్వోత్తరాలను వివరించాడు విశ్వామిత్రుడు.

www.sakshieducation.com

ఈ) శివధనస్సును ఎక్కుపెట్టగల వాడే సీతకు తగిన భర్త అని దశరధుడు అన్నాడు.

4. **క్రింది పేరా చదివి ఇచ్చిన ప్రశ్నలకు తగు సమాధానాలు వ్రాయండి.** **8 మా**

రామాయణ భారతాలు భరత జాతి ప్రపంచానికి అందించిన ఇతిహాసాలు. ఇతిహాసం అనగా ఇంతకుముందు జరిగిందని అర్థము. రామాయణం మానవ ఆదర్శ జీవనాన్ని కళ్ళకు కడితే మహాభారతం మానవజీవితంలోని మంచిచెడులు విశ్లేషిస్తుంది. వాల్మీకి వ్యాసమహర్షులు ప్రపంచానికి అందించిన కానుకలు ఇవి. రెండింటి కథలలో కథనంలో తేడాలున్న ఉపదేశం ఒకటే. ధర్మం జయిస్తుందని తెలపడం మహాభారతంలోని అంతర్గత గ్రంథం భగవద్గీత. కృష్ణుడు అర్జునునకు దీనిని ఉపదేశించాడు. మానవ జీవిత మూల్యాలను అద్భుతంగా తెలుపుతుంది భగవద్గీత. మధ్యయుగాలలో వెలువడిన మహాగ్రంథం పంచతంత్రం. విష్ణుశర్మ పశుపక్ష్యాదుల పాత్రలతో కథలను చెప్పించి మూర్ఖులైన రాజకుమారులను వివేకవంతులుగా మార్చిన ఇతివృత్తం పంచతంత్రం.

అ) ఇతిహాసం అనగానేమి?

ఆ) ప్రపంచానికి రామాణయ భారతాలు కానుకలుగా అందించిన మహర్షులు ఎవరు?

ఇ) మానవ జీవితమూలాలను అద్భుతంగా తెల్పేగ్రంథం ఏది?

ఈ) మూర్ఖులను సహితం వివేకవంతులుగా మార్చే ఇతివృత్తం గల గ్రంథం ఏది?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత – (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **3×4=12 మా**

5. వెన్నెల పాఠ్యాంశ రచయితను గూర్చి వివరించండి?

6. 'హాస్యము' ప్రక్రియను వివరించండి?

7. త్రిజట పాత్ర స్వభావమును మీ సొంతమాటల్లో వ్రాయండి.

**క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **3×8=24 మా**

8. వృద్ధుడు, ప్రయోజకుడైన యువకునికి మధ్యవున్న సంబంధం ఎలాంటిది? వారి మధ్య వున్న సంబంధాన్ని అనురాగాన్ని మీ సొంతమాటల్లో వివరించండి?

(లేదా)

చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలు వివరించండి?

9. భారతీయ జీవన విధానానికి రామాయం మార్గదర్శకమని నీవు ఎలా చెప్పగలవు? సొంతమాటల్లో వ్రాయండి?

(లేదా)

శ్రీరామ రావణుల మధ్య జరిగిన యుద్ధాన్ని మీ పఠనీయ గ్రంథం ఆధారంగా వివరించండి?

10. పెరుగుచున్న కోవిడ్–19 స్ట్రైన్‌ను దాని లక్షణాలను, అవి అదుపుచేయుటకు తీసుకొనవల్సిన జాగ్రత్తలను గూర్చి తెలియజేస్తూ మీ మిత్రునికి లేఖ వ్రాయండి?

(లేదా)

ప్రభుత్వం నిర్వహించుచున్న "నాడు–నేడు" కార్యక్రమమువల్ల పాఠశాలలు ఎలా వృద్ధిచెందాయో తెలియజేస్తూ వ్యాసాన్ని వ్రాయండి.

www.sakshieducation.com

## III. భాషాంశములు (32 మార్కులు)

11. "సుదతీ నూతన మదనా
మదనాగ పూర్ణ మణిమయసదనా" – పద్యపాదములలో గల అలంకారమును గుర్తించి, నిర్వచనము వ్రాయండి? 2 మా

12. "తన చూపంబుధి మీదఁజూచి శ్రవణద్వంద్వంబు రిక్కించివం"
పై పద్యపాదమునకు గణ నిర్ణయము చేసి ఏ ఛందస్సో నిర్ణయించండి? 2 మా

13.అ) హరిహర బ్రహ్మలను పురిటిబిడ్డలుగా చేసిన పురంధ్రీలలామ అనసూయ
(గీతగీసిన పదమునకు అర్ధం వ్రాయండి) 1 మా

ఆ) ఎంతటి కష్టములోనైనా తాలిమిని వదలరాదు. 1 మా
(గీతగీసిన పదమునకు అర్ధం గుర్తించి వ్రాయండి)
అ) బాధ ఆ) నవ్వు ఇ) ఓర్పు ఈ) బంధం

14.అ) విపినం నందు జంతువులు సంచరిస్తుండగా, ఆ వనములోనికి ఒక వేటగాడు ప్రవేశించాడు.
(పై వాక్యములోని పర్యాయపదాలను గుర్తించి వ్రాయండి) 1 మా

ఆ) పట్టణంలోని ప్రజలు అన్ని వసతులు గల గృహాన్ని నిర్మించుకొంటారు.
(గీతగీసిన పదమునకు పర్యాయపదములు వ్రాయండి) 1 మా

15.అ) కవిత్రయం మనకు అందించిన మహనీయ కావ్యం మహాభారతం
(గీతగీసిన పదానికి క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి వ్రాయండి) 1 మా
అ) కయ్యం ఆ) కర్జం ఇ) కబ్బం

ఆ) గర్వము మానవ అభివృద్ధిని కుంటుపరుస్తుంది.
(గీతగీసిన పదానికి వికృతిరూపాన్ని వ్రాయండి) 1 మా

16.అ) తిరుపతిలో గంగమ్మజాతర కనులవిందుగా జరుగుతుంది.
(గీతగీసిన పదానికి ప్రకృతి గుర్తించి విడిగా వ్రాయండి) 1 మా
అ) యతర ఆ) యాత్ర ఇ) జైత్ర ఈ) యాతర

ఆ) రాతిరివేళ త్వరగా పడుకొని వేకువనే నిద్రలేవడం మంచి అలవాటు.
(గీతగీసిన పదానికి ప్రృకితి రూపం వ్రాయండి) 1 మా

17. "దివస+ ఇంద్రుడు" పదమును కలిపి వ్రాయండి. 1 మా

18. వ్యాసునికి ఏపుణ్యాంగన భిక్షవేయలేదు. (గీతగీసిన పదాన్ని విడదీసి వ్రాయండి) 1 మా

19. ముత్యపుచిప్పలో పడిన నీటిబొట్టు ముత్యంలా మారుతుంది.
(గీతగీసిన పదాన్ని సంధిచేసి సంధిపేరు వ్రాయండి) 1 మా

20. తెలుగుభాష మృధుమధురమైనది (గీతగీసిన పదమునకు విగ్రహవాక్యం వ్రాయండి) 1 మా

21. కరోనావ్యాధి ఆబాలగోపాలాన్ని గడగడలాడించింది.
(గీతగీసిన పదము ఏ సమాసమో గుర్తించి వ్రాయండి) 1 మా

22. తెలుగువారిగా పుట్టడం, తెలుగు మాట్లాడడం మన మహాభాగ్యం
(గీతగీసిన పదము ఏ సమాసమో గుర్తించి వ్రాయండి) 1 మా
అ) విశేషణ పూర్వపద కర్మధాయము ఆ) విశేషణ ఉత్తరపద కర్మధారయం
ఇ) ఉపమాన పూర్వపద కర్మధారయం ఈ) ఉపమాన ఉత్తర పద కర్మధారయం

www.sakshieducation.com

23. దొంగలు పడి గృహంలో సొమ్మంతా ఊడ్చుకుపోవడం వల్ల వాళ్ళు చాలా బాధపడ్డారు.
(ఈవాక్యంలోని జాతీయాన్ని గుర్తించి అర్థం వ్రాయండి) 2 మా

24. 'గతజల సేతుబంధనం' - ఈ జాతీయాన్ని సొంత వాక్యంలో వ్రాయండి. 2 మా

25. "జ్ఞానోదయం అయింది, తెలిసివచ్చింది" అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తామో వ్రాయండి. 2 మా

26. "అబద్దమాడడం కన్నా మౌనం మేలు" ఈవాక్యానికి ప్రాచీన వచనమేదో గుర్తించండి.
అ) చెప్పెకంటె మౌనం మంచిది ఆ) అబద్దం కన్నా మాట్లాడకుండా ఉండటము మేలు
ఇ) అనృతమూడుట కంటే మౌనము మేలు

27. క్రింది పదాలలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించి వ్రాయండి. 1 మా
అ)దానము చేసి ఆ) దానము చేస్తూ ఇ) దానము చేయక ఈ) దానము చేస్తే

28. రాముడు రేపు రావచ్చు. (ఈ వాక్యాన్ని వ్యతిరేకార్థకంగా మార్చితే ఇలా మారుతుంది) 1 మా
రాముడు రేపు .........................

29. వెంకటేష్ పుస్తకం వ్రాశాడు. (కర్మణీ వాక్యంగా మార్చి వ్రాయండి) 1 మా

30. "వెంకటరమణ చేత చిత్రగ్రీవం పెంచబడింది" కర్తవాక్యంగా మార్చి వ్రాయండి. 1 మా

31. "రాధ నృత్యం బాగా చేయగలదు". ఏ రకమయిన వాక్యమో గుర్తించి వ్రాయండి. 1 మా
అ) సంంహార్థిక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం ఇ) అప్యర్థక వాక్యం

32. వర్షంకురిస్తే పంటలు పండుతాయి. ఏ రకమయిన వాక్యం 1 మా
అ) ఛేదర్దకు ఆ) సందేహార్థకం ఇ) శత్రర్థకం

33. "మీరు రావద్దు" అనే నిషేదార్థక వాక్యాన్ని అనుమత్యర్థకంగా మార్చి వ్రాయండి. 1 మా
అ) మీరు రావచ్చు ఆ) మీరు రావచ్చునా ఇ) మీరు రాకూడదు

www.sakshieducation.com

# 10వ తరగతి మాదిరి ప్రశ్నాపత్రము - 21-22

## సంగ్రహణాత్మకమదింపు -1 (2021)

**(ప్రథమభాష - కాంపోసిట్ కోర్స్)**

**పేపర్ - 1**

**తరగతి :** **(గరిష్ఠమార్కులు -70)** **సమయం :గం॥3.15 ని॥**

---

**విద్యార్థులకు సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.
2. ప్రశ్నాపత్రము చదువుకొనుటకు 15 ని॥లు జవాబులు వ్రాయుటకు 3.00 గం॥ సమయం కేటాయించబడినది. ప్రశ్నాపత్రం మూడు విభాగాలుగా వుంటుంది.
3. భాషాంశములకు సంబంధించిన అతి లఘు సమాధాన ప్రశ్నలకు జవాబులు ప్రధాన సమాధానపత్రంలోనే వ్రాయాలి. మీకిచ్చిన సమాధానపత్రం (బుక్‌లెట్‌లో)తో ప్రశ్నాపత్రం జతచేసి ఇవ్వరాదు.
4. భాషాంశాలకు సబంధించిన జవాబులను ఒకేచోట వరుసక్రమంలో వ్రాయాలి.
5. సమాధానాలు స్పష్టంగాను, సరళ వ్యవహారిక భాషలో ఉండేటట్లు వ్రాయాలి.

---

## విభాగము -1

**I. భాషాంశములు - (పదజాలం, వ్యాకరణం) - 12 మార్కులు**

**1. ఈ క్రింది అతి లఘు సమాధాన ప్రశ్నలకు గీతగీసిన పదాలకు అడిగిన విధముగా ఒక పదములో జవాబు వ్రాయండి.** **8×1=8 మా**

అ) కాశీ పట్టణములోని గృహిణులు గోమయంతో చక్కగా అలికి ముగ్గులు వేస్తారు. (గీతగీసిన పదానికి సరియైన అర్థములను వ్రాయండి)

ఆ) 'గృహమును ధరించియుండునది' అని వ్యుత్పత్తిగా గల పదమును వ్రాయండి.

ఇ) చదువు మానవులకు మూడవ నేత్రం వంటిది. గీతగీసిన పదానికి పర్యాయపదాలు వ్రాయండి.

ఈ) అర్థము లేకపోతే జీవితానికి అర్థంలేదని కొందరి వాదన. గీతగీసిన పదానికి నానార్థాలు వ్రాయండి.

ఉ) శతకములోని నీతిపద్యాలన్నీ ఒక్కొక్క పద్యం ఒక రత్నంతో సమానం. గీతగీసిన పదానికి వికృతిపదాన్ని వ్రాయండి.

ఊ) విహారయాత్రకు వెళ్ళిన విద్యార్థులు ప్రకృతి అందాలను పచ్చని చెట్లను చూచి నిట్టూర్పు విడిచారు. గీతగీసిన పదము ఏ సంధి గుర్తించి వ్రాయండి.

ఋ) తెలుగుభాష మృధుమధురమైనది. గీతగీసిన పదము ఏ సమాసం గుర్తించి వ్రాయండి.

ౠ) "సత్యాన్నే పలుకు, ధర్మాన్నే ఆచరించు" ఏ రకమైన వాక్యము వ్రాయండి.

**2. ఈ క్రిందివానికి సరియైన జవాబును గుర్తించి వ్రాయండి.** **2×1=2 మా**

అ) "హరిభజియించు హస్తములు, హస్తములు" ఈ వాక్యము నందు గల అలంకారమును గుర్తించి వ్రాయండి.

అ) ఛేకానుప్రాస ఆ) లాటానుప్రాస ఇ) వృత్త్యానుప్రాస ఈ) అంత్యానుప్రాస

ఆ) "ఆకంఠం" పదమునందు గల గణమును గుర్తించి వ్రాయండి.

అ) యగణము ఆ) తగణము ఇ) మగణము ఈ) సగణము

**3. క్రింది జాతీయాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు వ్రాయండి.** **2×1=2 మా**

అ) భగీరథ ప్రయత్నము ఆ) అగస్త్యభ్రాత

www.sakshieducation.com

**II. అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)**

**4. క్రింది పద్యాలలో ఒక పద్యమునకు ప్రతిపదార్థము వ్రాయండి. 1×5=5 మా**

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వముగాంచు సమంచిత ప్రభన్
బౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్

(లేదా)

శివరాజంతట మేల్ముసుంగుఁదెరలో - స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁ బోలునాయవనకాంతరత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగజూచి పల్కెవనితారత్నంబులీభ్యవహైం
దవభూజంగమ పుణ్యదేవతలు, మాతా! తప్పుసైరింపుమి!

**5. క్రింది అపరచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5×1=5 మా**

తివిరి యిసుమన, దైలంబు దీయవచ్చు
దవిలి మృగతృష్ణలోనీరు ద్రావవచ్చు
దిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చు
జేరి మూర్ఖులమనసు రంజింపరాదు

అ) ఇసుకలో ఏమి తీయవచ్చు?

ఆ) 'మృగతృష్ణ' అనగా అర్థమేమి?

ఇ) తిరిగి దేనిని సాధింపవచ్చు?

ఈ) ఎవరి మనసును రంజింపజేయలేము?

ఉ) ఈ పద్యమునకు శీర్షికా నిర్ణయం చేయండి?

**6. క్రింది అపరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5×1=5 మా**

సంస్కృతములో వ్యాసుడు రచించిన భారతమును తెలుగులోనికి నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడలు అనువదించాడు. వీరిని కవిత్రయం అన్నారు నన్నయ 11వ శతాబ్దమునకు చెందినవాడు ఈయన రాజరాజనరేంద్రుని ఆస్థానకవి. నన్నయకు ఆదికవి, శబ్దశాసనుడు అను బిరుదులు కలవు. నన్నయ తన రచనలో ప్రసన్నకథా కవితార్థయుక్తి, నానా రుచిరార్థసూక్తి నిధిత్వము, అక్షరరమ్యత కల్గివుంటాయని సగౌరవంగా తెల్పినాడు. నన్నయ కాలమునాటి శైలిమణి ప్రవాళశైలి అయినా నన్నయ భారతాన్ని ఆఖ్యానశైలిలో వ్రాసినాడు.

<u>ప్రశ్నలు :</u>

అ) సంస్కృత భారతాన్ని తెలుగులోనికి అనువదించిన కవులను ఏమంటారు?

ఆ) నన్నయ ఎవరి ఆస్థానకవి?

ఇ) నన్నయ గారి రచనలో విశిష్టతలేవి?

ఈ) నన్నయగా బిరుదము ఏవి?

www.sakshieducation.com

ఉ) నన్నయభారతం ఏ శైలిలో వుంది?

**7. క్రింది వాక్యాలను చదివి కథానుగుణంగా ఆవాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి, ఆ కాండల పేర్లు వ్రాయండి. 5×1=5 మా**

అ) హనుమంతుని మాట తీరు శ్రీరాముణ్ణి ఆకట్టుకుంది.

ఆ) రాముని ఎడబాటును తట్టుకోలేక దశరథుడు ప్రాణాలు విడిచాడు.

ఇ) హనుమంతుని గట్టిగా గుండెలకు హత్తుకున్నాడు శ్రీరాముడు.

ఈ) శివధనస్సును ఎక్కుపెట్టగలవాడే సీతకు తగిన భర్త అని దశరథుడు అన్నాడు.

ఉ) సీతఇచ్చిన చూడామణిని శ్రీరామునికి సమర్పించాడు హనుమంతుడు.

**III. వ్యక్తీకరణ – సృజనాత్మకత (38 మార్కులు) 9×2=18**

8. మానవ ప్రస్థానాన్ని తెలియజేసే మాణిక్యవీణ పాఠ్యాంశ రచయితను గూర్చి వ్రాయండి?

9. వచనకవిత ప్రక్రియను గూర్చి వివరించండి?

10. 'గోరంత దీపాలు' పాఠ్యాంశ రచయితను గూర్చి వ్రాయండి?

11. మా ప్రయత్నం పాఠ్యాంశ 'పీఠిక' ప్రక్రియను వ్రాయండి?

12. చిత్రగ్రీవం ఎలా పెరిగినదో మీ సొంతమాటల్లో వ్రాయండి?

13. మాతృభావన పాఠ్యాంశం ఆధారంగా మీరు గ్రహించిన ఐదు విషయాలు గ్రహించండి?

14. త్రిజట పాత్ర స్వభావాన్ని వ్రాయండి?

15. 'చెప్పుడు మాటలు చేటుకు కారణం' అనిన కవి మాటలుబట్టి మీరేమి గ్రహించారు క్లుప్తంగా వ్రాయండి?

16. మారీచుడు సీతారామ లక్ష్మణులను మోసగించిన విధములను వ్రాయండి?

**క్రింది ప్రశ్నలకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు వ్రాయండి. 4×5=20మా**

17. కోపం కారణంగా వ్యాసుడు కాశీ నగరాన్ని శపించాలనుకుంటున్నాడు కదా! కోపం మనిషి విచక్షణను నశింపజేస్తుంది అనే అంశం గురించి వ్రాయండి?

(లేదా)

మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించిన తీరును నీవెలా సమర్థిస్తావు, వ్రాయండి?

18. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలు విశదీకరించండి.

(లేదా)

శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య వున్న సామ్యాలు వ్రాయండి?

www.sakshieducation.com

19. భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని నీవు ఎలా చెప్పగలవు?

(లేదా)

వాలి సుగ్రీవుల మధ్య వైరానికి కారణమేమిటి?

20. అమరావతి సాంస్కృతిక వైభవాన్ని తెలియజేస్తూ మిత్రునకు లేఖ వ్రాయండి.

(లేదా)

స్త్రీలపట్ల మనం ఎలా ప్రవర్తించాలో మన బాధ్యతలేమిటో తెలిపేలా నినాదాలు / సూక్తులు వ్రాయండి?

www.sakshieducation.com

# 10వ తరగతి మాదిరి ప్రశ్నాపత్రము - 21-22

## సంగ్రహణాత్మకమదింపు -1 (2021)

### ప్రథమభాష - తెలుగు

**తరగతి :** **(గరిష్ఠమార్కులు -100)** **సమయం :గం॥3.15 ని॥**

---

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నాపత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.
2. ప్రశ్నాపత్రము చదువుకొనుటకు 15 ని॥లు జవాబులు రాయడానికి 3 గం॥ సమయం పడుతుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే (బుక్‌లెట్) వ్రాయలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయాలి.

---

**విభాగము -1**

**I. అవగాహన - ప్రతిస్పందన (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థము వ్రాయండి. 1×8=8 మా**

అ) కరిరాజున్ బిసతంతు సంతులచే గట్టన్ విజృంభించువాc
దురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింపcదీ
పురచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబు జిందు యత్నించుని
ద్ధరణిన్ మూర్ఖులcదెల్పునెవ్వడు సుధాధారాను కారోక్తులన్

(లేదా)

శివరాజంతట మేల్మిసుంగుదెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిc బోలు నాయవనకాంతా రత్నముల్ భక్తి గౌ
రవము వాఱగc జూచి పల్కెవనితా రత్నంబులీ భవ్య హైం
దవ భూజంగమ పుణ్యదేవతలు మాతా! తప్పు సైరింపుమీ !

**2. క్రింది పద్యములలో ఒకదాని పాదభంగం లేకుండా పూరించి భావాన్ని వ్రాయండి. 1×8=8 మా**

అ) అనలజ్యోతులనీ పతివ్రతల ...............................
.............................................................
.............................................................
........................ నీ పగది దుశ్చారిత్రముల్ సాగునే

(లేదా)

అనవుడు నల్లన నవ్వి .....................................
.............................................................
.............................................................
..........................నపారములైన యభీప్సితాన్నముల్

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి. 8మా**

అ) సుగ్రీవుడు ప్రాణభయంతో ఋష్యమూక పర్వతాన్ని చేరుకున్నాడు.
ఆ) కిష్కిందమంత్రులు బలవంతంగా సుగ్రీవుని రాజును చేశారు.
ఇ) ఋష్యమూక పర్వతం నుండి రామలక్ష్మణులను చూసిన సుగ్రీవుడి గుండెలో రాయిబడ్డట్టయింది.
ఈ) హనుమంతుని మాట తీరు శ్రీరాముణ్ణి ఆకట్టుకుంది.

www.sakshieducation.com

4. క్రింది అపరచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 8 మా

వ్యాసునిచే రచింపబడిన సంస్కృత భారతాన్ని జయ, జయసంహిత, పంచమవేదం అనుపేర్లతో కొనియాడారు. ఈ భారతాన్ని నన్నయ, తిక్కన, ఎర్రనలు తెలుగులోనికి అనువదించారు. వీరిని కవిత్రయం అన్నారు. 11వ శతాబ్దానికి చెందిన నన్నయ 'శ్రీవాణీగిరిజాశ్చరాయ' అను ప్రార్ధనతో ప్రారంభించి ఆది, సభ, అరణ్యపర్వముతో తృతీయాశ్వాసంలో 142 పద్యాలు వ్రాసి చరితార్థుడయినాడు. తిక్కన 'శ్రీగౌరీయనంగనాభ' అనుపద్యంతో ప్రారంభించి విరాటపర్వం మొదలు స్వర్గారోహణపర్వంతో పూర్తి చేసినారు. ఎర్రన అరణ్యపర్వశేషభాగానికి హరివంశం నందలి కొంతభాగాన్ని చేసి పూర్తిచేసినాడు. అందువల్లనే భారతానికి మహాభారతం అనే పేరు వచ్చింది.

ప్రశ్నలు :

అ) నన్నయగారి మొదటి పద్యమేది?

ఆ) తిక్కన భారతంలో మొదటి పద్యమేది?

ఇ) భారతానికి గల పేర్లేవి?

ఈ) ఎర్రన భారతంలో ఏ భాగాన్ని వ్రాశాడు?

## విభాగము-2

**II వ్యక్తీకరణ - సృజనాత్మకత - (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు వ్రాయండి. 3×4=12 మా**

5. జానపదుని జాబు పాఠ్యాంశ రచయితను గూర్చి మీకు తెలిసిన విషయాలు వ్రాయండి?

6. అయ్యలరాజు రామభద్రుని 'రామాభ్యుదయం' గ్రంథ ప్రబంధ ప్రక్రియను వివరించండి?

7. 'మారీచుడు' పాత్ర ఔచిత్యమును వివరింపుము?

**క్రింది ప్రశ్నలకు పది వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 3×8=24మా**

8. మీ పాఠ్యాంశం ఆధారంగా "పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" అనే వాక్యాన్ని సమర్థిస్తూ మీసొంత మాటల్లో వ్రాయండి?

(లేదా)

వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్పతనాన్ని గోరంతదీపాలు పాఠ్యాంశం ఆధారంగా మీ సొంతమాటల్లో వ్రాయండి?

9. పఠనీయ గ్రంథమయిన రామాయణం ఆధారంగా వాలి సుగ్రీవుల యుద్ధానికి గల కారణాలు తెల్పండి?

(లేదా)

సీతారామ లక్ష్మణుల వనవాసానికి గల కారణాలు, వనవాసానికి సిద్ధమయిన విధానములను వివరింపుము?

10. మహిళలపై చూపుతున్న వివక్షతను వారిపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, మహిళలందరూ ధైర్యంతో మెలగాలని తెలియజేస్తూ కరపత్రం తయారు చేయండి?

(లేదా)

కరోనా కారణంగా లాక్‌డౌన్ విధించినపుడు ఆ సమయంలో నీవెలా గడిపినావో తెలియజేస్తూ మీ మిత్రునకు / మిత్రురాలికి లేఖ వ్రాయండి?

www.sakshieducation.com

**విభాగము -3**

**III. భాషాంశములు (32 మార్కులు)**

11. శివాజీ కళ్యాణ దుర్గాన్ని జయించాడు.
వీరులకు సాధ్యము కానిది లేదు కదా! ఈ వాక్యములందు గల అలంకారమును గుర్తించి వ్రాయండి. 2 మా

12. క్రింది పద్యపాదమునకు గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి ఏ పద్యపాదమో వ్రాయండి.
"చిక్కనిపాలపై మిసిమిఁ జెందిన మీఁగడ పంచదారతో" 2 మా

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధముగా జవాబులు వ్రాయండి.**

13. అ) సోమరివారు వ్యర్థపు మాటలతో కాలక్షేపం చేస్తారు. గీతగీసిన పదమునకు అర్థం వ్రాయండి. 1 మా

ఆ) సఖుడు కష్టసుఖాలలో అన్నివేళలా తోడునీడగా ఉంటాడు.
(గీతగీసిన పదానికి అర్థం గుర్తించి వ్రాయండి) 1 మా
అ) మిత్రుడు ఆ) బంధువు ఇ) కొడుకు ఈ) రక్షకుడు

14. అ) కాశీ విశ్వేశ్వరుడు పారాశర్యుని పరీక్షించినాడు. గీతగీసిన పదమునకు పర్యాయపదములు వ్రాయండి. 1 మా

ఆ) రోజురోజుకు పసిడి ధర పెరుగుతున్నది. గీతగీసిన పదానికి సరైన పర్యాయపదాలు గుర్తించి విడిగా వ్రాయండి. 1 మా
అ) బంగారం, కాంచనం ఆ) పుత్తడి, ఇత్తడి ఇ) వెండి, పుత్తడి ఈ) హిమం, హేమం

15. అ) సిరిని కురిపించు లచ్చిని ప్రసన్నం చేసుకోవడానికి శ్రీలక్ష్మిని పూజించాలి.
(పై వాక్యము నందు ప్రకృతి-వికృతులు గుర్తించి వ్రాయండి) 1 మా
అ) మొరకులు ఆ) మురుకులు ఇ) యరుగులు

ఆ) మూర్ఖులకు నీతులు చెప్పడం వల్ల వారికి లోకువ అవుతాయి. గీతగీసిన పదమునకు సరైన వికృతిరూపం గుర్తించి వ్రాయండి. 1 మా

16. అ) మంచి గొనములు అలవరచుకోండి. గీతగీసిన పదమునకు ప్రకృతి రూపం వ్రాయండి. 1 మా

ఆ) పరీక్షా సమయంలో విద్యార్థులు నిముసము అయినా వృధా చేయరాదు. గీతగీసిన పదమునకు ప్రకృతిరూపం గుర్తించి వ్రాయండి. 1 మా
అ) నిమిషం ఆ) నెమసం ఇ) నీమూసం

17. ఆశీః+వాదము సంధి కలిపి వ్రాయండి. 1 మా

18. మానవులకు పుస్తకాలు మంచి నేస్తాలు. గీతగీసిన పదమును విడదీసి వ్రాయండి. 1 మా

19. తెలుగు వాఙ్మయము ఎంతో ప్రఖ్యాతి చెందింది. గీతగీసిన పదమునకు సంధి పేరును గుర్తించి వ్రాయండి. 1 మా
అ) విసర్గ సంధి ఆ) అనునాసిక సంధి ఇ) జశ్త్వసంధి ఈ) గుణసంధి

20. తెలుగుభాష మాట్లాడటం తెలుగువారిగా పుట్టడం మన మహాభాగ్యం. గీతగీసిన పదము ఏ సమాసమో గుర్తించి వ్రాయండి. 1 మా
అ) ఉపమాన ఉత్తర పదకర్మధారయ సమాసం ఆ) ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం
ఇ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం ఈ) విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం

21. క్రింది వాక్యంలో షష్ఠీ తత్పురుష సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా
ఆది మానవుని నుండి ఆధునికుల వరకు మానవచరిత్ర ఎన్నో మలుపులు తిరిగింది.

www.sakshieducation.com

22. భక్తులు <u>గంగానది</u>లో స్నానంచేసి పునీతులవుతున్నారు. గీతగీసిన పదానికి విగ్రహవాక్యం వ్రాయండి. 1 మా

23. 'గతజల సేతు బంధనం' జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని వ్రాయండి. 2 మా

24. 'మంత్రాలకు చింతకాయలు రాలవు' ఈ జాతీయాన్ని ఏ సమయంలో వాడుతారో విశ్లేషించి వ్రాయండి. 2 మా

25. 'పనికిరాని వాటిని ఏరిపారేయటం' అనే అర్థంలో వాడే జాతీయాన్ని గుర్తించి వ్రాయండి. 2 మా

అ) గ్రామోద్ధరణ ఆ) స్వస్తివాచకం ఇ) కలుపుతీయడం ఈ) గజ్జెకట్టడం

26. "అక్కడజూడాకర్ణుడను పరివ్రాజకుడుకలడు". ఆధునిక వచనరూపాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా

అ) అక్కడ చూడాకర్ణుడనే సన్యాసి ఉన్నాడు. ఆ) అక్కడ చూడాకర్ణుడనే పరివ్రాజకుడున్నాడు

ఇ) అక్కడఁ జూడాకర్ణుడనే సన్యాసికలడు ఈ) చూడాకర్ణుడనే సన్యాసి ఉన్నాడు.

27. గంగ, వెంకటేష్ బాగా అల్లరిచేస్తారు. ఈ వాక్యాన్ని వ్యతిరేకార్థక వాక్యంగా మార్చి వ్రాయండి. 1మా

28. క్రింది పదాలలో వ్యతిరేకార్థక పదమును గుర్తించి వ్రాయండి. 1 మా

అ) అంది ఆ) అందిస్తూ ఇ) అందక ఈ) అందితే

29. "సుగ్రీవుడు వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు" వాక్యాన్ని కర్మణీవాక్యంగా మార్చి వ్రాయండి. 1మా

30. "వఙదైన చేనుదున్నవద్దు". అని, కవి అన్నాడు. (ఈ వాక్యం ఏకరకమయిన వాక్యమో గుర్తించి వ్రాయండి) 1 మా

అ) ప్రత్యక్ష కథనం ఆ) పరోక్ష కథనం ఇ) సంశ్లిష్ట వాక్యం ఈ) సంయుక్త వాక్యం

31. క్రింది వానిలో ఛేదర్థక వాక్యం గుర్తించండి. 1 మా

అ) వర్షాలు కురవాలి పంటలు పండాలి ఆ) వర్షాలు కురిస్తే పంటలు పండుతాయి

ఇ) వర్షాలు వచ్చినా పంటలు పండలేదు ఆ) వర్షాలు కురవక వంటలు పండలేదు

32. మాస్క్ ధఱించనిదే లోనికి ప్రవేశము లేదు. ఏ రకమైన వాక్యమో గుర్తించి వ్రాయండి. 1 మా

అ) నిషేదార్థక వాక్యం ఆ) సందేహార్థక వాక్యం ఇ) అనుకూలవాక్యం ఈ) హేత్వర్థకవాక్యం

33. "కరోనావ్యాధికి మందు కనుగొనగలనని భారతదేశం ప్రకటించింది." ఏరకమైన వాక్యమో గుర్తించి వ్రాయండి. 1 మా

అ) సందేహార్థక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం ఇ) అనుకూలవాక్యం ఈ) నిశ్చయార్థక వాక్యం

www.sakshieducation.com

# 10వ తరగతి మాదిరి ప్రశ్నాపత్రము - 21-22

## సంగ్రహణాత్మకమదింపు -1 (2021)

### ప్రథమభాష - తెలుగు

**తరగతి :** **(గరిష్ఠమార్కులు -100)** **సమయం :గం॥3.15 ని॥**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నాపత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.
2. ప్రశ్నాపత్రము చదువుకొనుటకు 15 ని॥లు జవాబులు రాయదానికి 3 గం॥ సమయం పడుతుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే (బుకెలెట్) వ్రాయలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయాలి.

**విభాగము -1**

**I. అవగాహన - ప్రతిస్పందన (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థము వ్రాయండి. 1×8=8 మా**

అ) ఆకంఠంబుగ నిప్డుమాధుకర బిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నంగడునంగ లార్చెదవుమేలే? లెస్స శాంతుడవే!
నీకంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్

(లేదా)

అనలజ్యోతుల నీపతివ్రతలఁ బాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱగి యస్తధ్వస్తులైపోరె? వి
త్తనమేనిల్చునే? మున్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన? మో
జననీ! హైందవ భూమినీపగిది దుశ్చారిత్రముల్ సాగునే?

**2. క్రింది పద్యములలో ఒకదాని పాదభంగం లేకుండా వ్రాసి, భావం వ్రాయండి. 1×8=8 మా**

అ) స్థిరతర ధర్మవర్తన ........................................
..........................................................
..........................................................
.....................యిడినందున నేమికొఱంత భాస్కరా!

(లేదా)

అనవుడు నల్లన నవ్వి .......................................
..........................................................
..........................................................
.........................నపారములైన యభీప్సితాన్నముల్

**3. రామాయణం నుండి ఇవ్వబడిన క్రింది వాక్యములను సంఘటనా క్రమములో వ్రాయండి. 8మా**

అ) రాముని ఎడబాటు తట్టుకోలేక దశరధుడు ప్రాణాలు విడిచాడు.

ఆ) పుత్రవ్యామోహంతో కౌసల్య శ్రీరాముని వెంట వనవాసానికి సిద్ధపడింది.

ఇ) పద్నాలుగు సంవత్సరాలు కాగానే రాముని దర్శనం కాకుంటే అగ్నిప్రవేశం చేస్తానని భరతుడు అంటాడు.

ఈ) గుహుని సహకారంతో భరద్వాజాశ్రమం చేరుకున్నాడు భరతుడు.

www.sakshieducation.com

4. క్రింది కరపత్రంను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 8 మా

> రోడ్డుభద్రతా వారోత్సవాలు
>
> నగరపౌరులకు పోలీసువారి విన్నపం!
>
> ఇటీవల మన నగరంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. ఈ విషయం మనందరికీ తెలుసు, చుట్టుప్రక్కల గ్రామాల నుండి అనేకమంది పనుల నిమిత్తం పట్టణానికి వస్తూవుంటారు వాహనాలు ఎక్కువగా ఉన్నాయి, రోజూ పట్టణంలో అనేకచోట్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. హెల్మెట్ లేకుండా బైక్‌లు నడుపుతున్నారు రోడ్డుమీద దెబ్బలు తగిలి అకాలమరణం పొందుతున్నారు.
>
> హెల్మెట్, లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుట ప్రమాదం. ఇది నేరం. ఇంకా ముఖ్యంగా చిన్నపిల్లలకు ముచ్చటకోసం ద్విచక్రవాహనాలు (బైక్‌లు) ఇచ్చి పంపుతున్నారు. పోలీసుశాఖ వారి ఉత్తర్వులు ధిక్కరించి ప్రమాదాలపాలవుతున్నారు. అందరూ గుర్తించుకోవాల్సిన విషయాలు ప్రమాదాలను అరికడదాం! నిబంధనలు పాటిద్దాం! నిండు జీవితాన్ని అనుభవిద్దాం!
>
> ఇట్లు
>
> ప్రతులు : 1000, పోలీసు శాఖ,
>
> తేది: ××××××. నెల్లూరు పట్టణం.

ప్రశ్నలు:

అ) పై కరపత్రాన్ని ఏ సందర్భంలో విడుదల చేశారు?

ఆ) ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయం ఏమి ఉపయోగించాలి?

ఇ) చిన్నపిల్లలకు ఇవ్వకూడనిది ఏమి?

ఈ) పై కరపత్రంలో గల నినాదాలు గుర్తించి వ్రాయండి?

## విభాగము-2

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత - (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానపరచుము. 3×4=12 మా**

5. భిక్ష పాఠ్యాంశ రచయితను గూర్చి వ్రాయండి?

6. బోయి భీమన్న గారి జానపదుని జాబులోని నేపధ్యాన్ని వ్రాయండి?

7. పఠనీయ గ్రంథమయిన రామాయణం నందలి 'శ్రీరాము'ని పాత్రను క్లుప్తంగా వ్రాయండి?

**క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో జవాబులు వ్రాయండి. 3×8=24మా**

8. గోరంతదీపాలు కథానికలో వృద్ధుని పాత్రస్వభావాన్ని విశిష్టతను మీ సొంతమాటల్లో వ్రాయండి?

(లేదా)

పల్లెటూళ్ళు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా వుంటుంది అన్న రచయిత మాటల్ని సమర్థిస్తూ, పల్లెల సంస్కృతిని కోల్పోకుండా ఉండాలంటే ఏం చేయాలో మీ సొంతమాటల్లో వ్రాయండి?

9. పఠనీయగ్రంథమయిన రామాయణం యొక్క ప్రాశస్త్యాన్ని గూర్చి వ్రాయండి?

(లేదా)

శ్రీరామ సుగ్రీవుల మైత్రిని ఈ పాఠ్యాంశం ఆధారంగా మీ సొంతమాటల్లో వ్రాయండి?

10. కోపం వల్ల గౌరవం తగ్గుతుందనే విషయాన్ని తెలియజేస్తూ మీ మిత్రునికి లేఖ వ్రాయండి?

(లేదా)

www.sakshieducation.com

నేడు విద్యార్థులకు చేయూతగా గౌరవ ముఖ్యమంత్రి గారు అందజేస్తూ "అమ్మఒడి" పథకం విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుందో 15 వాక్యాలలో వ్యాసం వ్రాయండి?

## విభాగము -3

**III. భాషాంశములు (32 మార్కులు)**

11. "మా పొలంలో బంగారం పండింది". ఈ వాక్యం నందు గల అలంకారంను గుర్తించి వ్రాసి నిర్వచించండి. 2 మా

12. "నీరము తప్త లోహమున నిల్చియనామకమై నశించునా" ఈ పద్యపాదమునకు గురులఘువులు గుర్తించి విభజన చేసి ఏ పద్యపాదమో వ్రాయండి. 2 మా

13. అ) సూడిగములు ఘల్లుఘల్లున మ్రోగగా పార్వతి వ్యాసుని పిల్చింది.
(గీతగీసిన పదమునకు అర్థం వ్రాయండి) 1 మా

ఆ) రాజు ప్రకృతి అందాన్ని తదేకంగా చూస్తూ నిలబడ్డాడు.
(గీతగీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా వ్రాయండి) 1 మా
అ) ఆశ్చర్యంగా ఆ) అదేపనిగా ఇ) కోపంగా ఈ) వినయంగా

14. అ) శంకరుడు అందరికీ శుభములు కల్గించును. గీతగీసిన పదానికి పర్యాయపదములు వ్రాయండి. 1మా

ఆ) సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. గీతగీసిన పదానికి పర్యాయపదం గుర్తించి వ్రాయండి. 1 మా
అ) చంద్రుడు, శశి ఆ) సూర్యుడు, దివాకరుడు
ఇ) నక్షత్రం, దిక్కు ఈ) మబ్బు, మేఘం

15. అ) విద్యార్థులు దోసము లు లేకుండా వ్రాయుటకు కృషిచేయాలి.
గీతగీసిన పదమునకు ప్రకృతిరూపం వ్రాయండి. 1 మా

ఆ) సెలవుల్లో చాలామంది జాతరలకు వెళ్తారు.
గీతగీసిన పదానికి ప్రకృతిరూపాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా
అ) యాత్ర ఆ) జాత్ర ఇ) పాత్ర

16. అ) పాలకుల ఆజ్ఞ ప్రజలకు శిరోధార్యం కావాలి. వికృతిని వ్రాయండి. 1 మా

ఆ) ఆరోగ్యమే మహాభాగ్యం గీతగీసిన పదానికి వికృతిరూపాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా
అ) బాగ్గెము ఆ) భగ్యం ఇ) భోగము ఈ) బోగియము

17. చంద్రంకు పాల మీగడ అంటే చాలా ఇష్టం. (గీతగీసిన పదాన్ని విడదీసి వ్రాయండి) 1 మా

18. పుణ్య + అంగనః సంధిపదాలు కలిపి వ్రాయండి. 1 మా

19. తెలుగు పద్యాలు అమృత తుల్యాలు. గీతగీసిన పదము ఏ సంధి? గుర్తించి వ్రాయండి. 1 మా
అ) సవర్ణదీర్ఘసంధి ఆ) యణాదేశసంధిఇ) లులనల సంధి ఈ) ప్రాతాదుల సంధి

20. రూపాయికి పదహారు అణాలు. గీతగీసిన పదానికి విగ్రహవాక్యం వ్రాయండి. 1 మా

21. హనుమంతుడు కూటాగ్రము పై కాలుమోపాడు. గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి. 1మా

22. క్రింది పదాలలో ద్విగు సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా
అ) భక్తి గౌరవములు ఆ) మహాభాగ్యము ఇ) నాల్గుదెసుల ఈ) పల్లెజీవితం

23. మా తెలుగు ఉపాధ్యాయులు అన్ని సందర్భాలలో స్థితప్రజ్ఞత కనబరుస్తారు. ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించండి. 2 మా

www.sakshieducation.com

24. 'భగీరథ ప్రయత్నం' జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని వ్రాయండి. 2 మా

25. 'అగస్త్యభ్రాత' ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో వ్రాయండి. 2 మా

26. 'వ్రతము తప్పి భుజింపంగ వలను గాదు' ఈ వాక్యాన్ని ఆధునిక భాషాపరివర్తనము గుర్తించి వ్రాయండి. 1 మా

అ) నియమాన్ని వదలక భోజనం చేస్తాను.

ఆ) నియమాన్ని వదిలేసి భోజనం చేయడం వీలుకాదు.

ఇ) నియమాన్ని వదిలేసి భోజనం చేస్తాను.

ఈ) నీతి నియమం లేకుండా భోం చేస్తాను.

27. జాహ్నవి పాతాళంలోనికి ప్రవహించింది. ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం వ్రాయండి. 1 మా

28. క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి వ్రాయండి. 1 మా

అ) మేయక ఆ) మేసి ఇ) మేస్తూ ఈ) మేయాలని

29. విశ్వేశ్వరుడు వ్యాసుని శపించాడు. ఈ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా మార్చి వ్రాయండి. 1 మా

30. "వాల్మీకిచే రామాయణం రచించబడినది". ఈ వాక్యము ఏ రకమైన వాక్యం గుర్తించి వ్రాయండి. 1 మా

అ) కర్తరి, ఆ) కర్మణీ ఇ) సంయుక్త ఈ) సర్లోష్ట

31. 'నేను పరీక్ష వ్రాయగలను' ఏ రకమైన వాక్యమో వ్రాయండి. 1 మా

32. "ఔరా! ఈ చిత్రం ఎంత అందంగా ఉన్నది!" ఏ రకమైనవాక్యమో వ్రాయండి. 1 మా

33. "దయచేసి నన్ను అనుమతించు" ఏ రకమైన వాక్యమో గుర్తించి వ్రాయండి? 1 మా

అ) ప్రశ్నార్థకం ఆ) ప్రార్థనార్థకం ఇ) విధ్యర్థకం ఈ) ఛేదర్థకం

www.sakshieducation.com

# 10వ తరగతి మాదిరి ప్రశ్నాపత్రము - 21-22

## సంగ్రహణాత్మకమదింపు -1 (2021)

### ప్రథమభాష - తెలుగు

తరగతి : (గరిష్ఠమార్కులు -100) సమయం :గం॥3.15 ని॥

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నాపత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.
2. ప్రశ్నాపత్రము చదువుకొనుటకు 15 ని॥లు జవాబులు రాయడానికి 3 గం॥ సమయం పడుతుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే (బుకెలెట్) వ్రాయలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయాలి.

**విభాగము -1**

**I. అవగాహన - ప్రతిస్పందన (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థము వ్రాయండి. 1×8=8 మా**

అ) తన చూపయిది, మీద జూచి శ్రవణద్వంద్వంబు రిక్కించివం
చిన చంచద్భుజముల్ సముత్కట కటీసీమంబులన్ బూన్చితో,
కనభోవీధికిఁ బెంచియుంగ్రులితియుగబెట్టి బిట్టూది గ్ర
క్కున నక్కొండ యడంగ ద్రొక్కి పయికింగుప్పించి లంఘించుచోన్

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వముగాంచు సమంచిత ప్రభన్
బేరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్

**2. క్రింది పద్యములలో ఒకదాని పాదభంగం లేకుండా పూరించి, భావం వ్రాయండి. 1×8=8 మా**

అ) వేద పురాణ శాస్త్ర పదవీ ..................................

.....................................................................

.....................................................................

............................................ ఘల్లు ఘల్లనన్

(లేదా)

శివరాజంతట మేల్మసుంగుదెరలో ......................

.....................................................................

.....................................................................

................................ మాతా! తప్పుసైరింపుమీ!

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన క్రింది సంఘటనలను వరుసక్రమంలో వ్రాయండి. 8మా**

అ) అరణ్యంలో సీతను వెతుకుతూ వెళుతున్న రామలక్ష్మణులకు రక్తంతో తడిసిన జటాయువు కనిపించాడు.

ఆ) మారీచుని కంఠధ్వనిని రామునిదిగా భావించి సీత ఆందోళన చెందింది.

ఇ) రావణుడు ఖడ్గంతో తనను ఎదిరించిన జటాయువు రెక్కలను కాళ్ళను నరికివేశాడు.

ఈ) శ్రీరాముని ఆజ్ఞ ప్రకారం లక్ష్మణుని కత్తిదెబ్బకు శూర్పణఖ ముక్కు చెవులు తెగిపడ్డాయి.

www.sakshieducation.com

4. **క్రింది అపరిచిత గద్యాన్ని చదివి (లేఖప్రక్రియ) ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **8 మా**

బుచ్చిరెడ్డిపాళెం,
తేది:.............. .

ప్రియమిత్రుడు చెంచురామ్‌కు,

నేను క్షేమము. నీవును క్షేమంగా వుండాలని కోరుకుంటున్నాను. నేను బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదివి పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాయాలని ఆశిస్తున్నాను. సెలవులకు నీవు తప్పక మావూరికి రావాలి. మా పల్లెలో పచ్చదనంతో పక్షుల కిలకిలారావాలుతో కళకళలాడుతూ ఉంటాయి. పల్లెలలోని ప్రజలు ఒకరిని ఒకరు ఆత్మీయంగా బంధుత్వాలతో పిలుచుకుంటూ ఉంటారు. స్వచ్ఛమైన గాలి, పచ్చని పంటలు మనస్సును మరో ప్రపంచంలోకి తీసుకెళుతాయి. కాబట్టి నీవు తప్పక మా వూరికి రాగలవు.

ఇంతే సంగతులు

ఇట్లు
నీ ప్రియమైన స్నేహితుడు,
శ్రీనివాసులు.

<u>చిరునామా:</u>
ఆడేరు చెంచురామ్,
నాయుడుపేట గ్రామం & పోస్టు,
నాయుడుపేట మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
పిన్ – 123456.

<u>ప్రశ్నలు:</u>

అ) పై లేఖ ఎవరు ఎవరికి వ్రాశారు?

ఆ) పై లేఖలో ఏ విషయాన్ని వర్ణించారు?

ఇ) మానవుని మరో ప్రపంచంలోనికి తీసుకెళ్ళేవి ఏవి?

ఈ) పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి?

## <u>విభాగము-2</u>

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత – (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **3×4=12 మా**

5. అయ్యలరాజు రామభద్రుని జీవిత విశేషాలు వివరించండి?

6. నైతిక విలువలు తెలియజెప్పి 'శతకం' ప్రక్రియ పరిచయం చేయండి?

7. పఠనీయ గ్రంథం రామాయణం ఆధారంగా 'త్రిజట' పాత్ర స్వభావాన్ని తెలియజేయండి.

**క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **3×8=24మా**

8. శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను వ్రాయండి.

(లేదా)

వృద్ధునికి, ప్రయోజకుడైన యువకునికి మధ్య ఉన్న సంబంధం ఎలాంటిది? వారిమధ్య గల అనురాగాన్ని మీ సొంత మాటల్లో వ్రాయండి?

9. 'చెప్పుడు మాటలు చేటుకు కారణం' అనిన వాక్యాన్ని రామాయణం ఆధారంగా నీవు ఎలా సమర్థించగలవు?

(లేదా)

www.sakshieducation.com

శ్రీరాముడు వానర సైన్యంతో లంకానగరాన్ని చేరిన వృత్తాంతమును వివరించండి?

10. 'మాతృభావన' పాఠ్యాంశం ఆధారంగా స్త్రీలపట్ల మనం ఎలా ప్రవర్తించాలో మన బాధ్యతలేమిటో తెలిపే విధముగా నినాదాలు / సూక్తులు వ్రాయండి.

(లేదా)

మన పరిసరాల్లో జీవించే పశుపక్ష్యాదుల పట్ల మనం ఏ విధంగా ప్రవర్తించాలో తెలుపుతూ కరపత్రం తయారు చేయండి?

## విభాగము -3

**III. భాషాంశములు (32 మార్కులు)**

11. 'అనుచున్ జేవుఱు మీఱు కన్నుఁగవతో నా స్పందితోష్ఠంబుతో ఘనహుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లునా" – పై పద్యపాదము నందు గల అలంకారం గుర్తించి వ్రాయండి. 2 మా

12. "అనవుడు నల్ల నవ్వి కమలాననయిట్లను, లెస్సగాకయో" పద్యపాదమునకు గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి ఏ పద్యపాదమో వ్రాయండి? 2 మా

13.అ) భారతదేశ ఘనత హిమాలయాలంత ఎంతైనది. గీతగీసిన పదానికి అర్థాన్ని వ్రాయండి. 1 మా

ఆ) ఉపాధ్యాయునికి చేరువలో ఉంటే విజ్ఞానం పెరుగుతుంది. గీతగీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా

అ) శిక్షణ ఆ) తరగతి ఇ) దగ్గర ఈ) దూరము

14.అ) రోజురోజుకు పసిడి ధర పెరుగుతున్నది. గీతగీసిన పదానికి సరైన పర్యాయపదాలు వ్రాయండి. 1మా

అ) శరీరం, కాయం ఆ) జీవిం, ప్రాణం ఇ) తరువు, తనువు ఈ) దేహం, మోహం

ఆ) దేహమునకు తగిన వ్యాయామం అవసరం. గీతగీసిన పదానికి సరైన పర్యాయపదములు గుర్తించి వ్రాయండి. 1 మా

15.అ) చందురుడు వెన్నెలను కలుగజేస్తాడు. గీతగీసిన పదానికి ప్రకృతి వ్రాయండి. 1 మా

ఆ) ప్రతిమనిషికి గొనము ప్రధానముకాని అందము ప్రధానం కాదు. గీతగీసిన పదానికి ప్రకృతిరూపాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా

అ) అధికారం ఆ) గుణము ఇ) సుందరము ఈ) గానము

16.అ) ఉత్తర దిశ కుబేర స్థానము గీతగీసిన పదమునకు వికృతిరూపం వ్రాయండి. 1 మా

ఆ) విద్యార్థులు భక్తితో గురువును సేవించవలయును.
(గీతగీసిన పదానికి వికృతిరూపం గుర్తించి వ్రాయండి) 1 మా

అ) భక్తి ఆ) రక్తి ఇ) ముక్తి ఈ) బత్తి

17. మనకు తగిన వారితోనే సరసపుమాటలు మాటలాడవలెను.
(గీతగీసిన పదాన్ని విడదీసి వ్రాయండి) 1 మా

18. ఆ + విధంబున – సంధిపదాలను కలిపి రాయండి. 1 మా

19. దేవాలయం గోపురాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గీతగీసిన పదములోని సంధిని గుర్తించి విడిగా వ్రాయండి. 1 మా

అ) సవర్ణదీర్ఘసంధి ఆ) గుణసంధి ఇ) అత్వసంధి ఈ) ఇత్వసంధి

20. పట్టుదలతో ప్రయత్నిస్తే అసాధ్యం ఏదీ ఉండదు. గీతగీసిన పదానికి విగ్రహవాక్యం వ్రాయండి. 1మా

21. రైతుల దీనగతి పట్టించుకునేదెవరు? గీతగీసిన పదం ఏ సమాసమో వ్రాయండి. 1 మా

www.sakshieducation.com

22. క్రింది పదాలలో బహుప్రీహి సమాసమునకు చెందినపదాన్ని గుర్తించి వ్రాయండి. 1 మా

అ) భిక్షాపాత్ర ఆ) మూడుతరాలు ఇ) అనుకూలం ఈ) కమలానన

23. పదోతరగతి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారని వినగానే వెంకటేష్ ఆనందం మిన్నందుకున్నది. ఈ వాక్యము నందు గల జాతీయాన్ని గుర్తించి వ్రాయండి. 2 మా

24. "రూపుమాపటం" ఈ జాతీయాన్ని ఏ సమయంలో వాడుతారో వ్రాయండి. 2 మా

25. నిమ్మకునీరెత్తినట్లు ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని వ్రాయండి. 2 మా

26. "అనువైన బుద్ధి యొసంగుమీ" ఈ వాక్యానికి సరియైన ఆధునికభాషా పరివర్తనం గుర్తించి వ్రాయండి. 1 మా

అ) అనువగు బుద్ధి యొసంగుమాకు ఆ) అనువైన బుద్ధి ఇవ్వుము

ఇ) అనువైన బుద్ధి మాకు ఇవ్వాలి ఈ) అనువౌబుద్ధిని ఒసగుము

27. 'మల్లెపూలు సువాసనను వెదజల్లుతాయి' ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యాన్ని వ్రాయండి. 1 మా

28. క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి వ్రాయండి. త1 మా

అ) నిద్రించు ఆ) నిద్రిస్తూ ఇ) నిద్రించి ఈ) నిద్రించక

29. "ఇస్రోశాస్త్ర వేత్తలు రోదసిలోకి మరో ఉపగ్రహాన్ని పంపినారు" కర్మణీవాక్యంగా మార్చి వ్రాయండి. 1మా

30. 'హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు'. ఈ వాక్యం కర్మణీవాక్యంగా మార్చినపుడు క్రిందిలా వుండాలి. 1 మా

సముద్రము హనుమంతునిచే ................................ (పూరించుము)

31. 'రవి గుడికి, అమ్మబడికి వెళ్ళారు' ఇది ఏ రకమైన వాక్యమో వ్రాయండి. 1 మా

32. 'నేను ఈ రోజు బడికి రాలేను" అని సీత చెప్పింది. ఇది ఏ రకమైన వాక్యం వ్రాయండి. 1 మా

33. "నీకు ఆయురారోగ్యములు కలుగుగాక" ఇది ఏరకమైన వాక్యమో గుర్తించి వ్రాయండి. 1 మా

అ) అనుమత్యర్థక వాక్యం ఆ) ఆశీరార్థాకము ఇ) ఛేదర్ధకము ఈ) ఆశ్చర్యార్థక వాక్యము

www.sakshieducation.com